జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శనివారం 6-9-2025 పేజీలు : 8




## గణేష్ నిమజ్జనం కోసం
# పటిష్టమైన భద్రత
### పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 05,ప్రజాజ్యోతి: కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం తెలిపారు.

మిగతా 6లో...







# ఓ బొజ్జ గణపయ్య వెళ్ళి రావయ్య

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 05,( ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా అంతా శుక్రవారం వినాయక నిమజ్జనోత్సవాలతో కళకళలాడింది. గత పదిరోజులుగా పలు కాలనీలు, బజార్లు, గ్రామాలలో ప్రతిష్టించిన శ్రీ విఘ్నేశ్వరుని ప్రతిమలు భక్తుల ఘనతతో వీధులలో ఊరేగింపుల రూపంలో నదులు, చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయబడ్డాయి.“ఓ బొజ్జ గణపయ్య వెళ్లిరావయ్య” అంటూ భక్తులు గోషాలు చేయడంతో వాతావరణం గణపయ్య నినాదాలతో మారుమోగింది. డప్పులు, వాయిద్యాలు, డీజే సౌండ్స్, నృత్యాలతో వాతావరణం పండుగ శోభను దాల్చింది. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు.జిల్లాలోని మానేరు నది ఘాట్‌లు, లోయర్ మానేరు డ్యామ్, వివిధ చెరువులు నిమజ్జన కార్యక్రమాలకు ప్రధాన కేంద్రములుగా నిలిచాయి. స్థానిక పోలీసులు, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, సన్నిహిత గ్రామాల యువజన సంఘాలు కలిసి నిమజ్జనం సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

వివరాలు లోపల్లి పేజీల్లో



# ఓ బొజ్జ గణపయ్య వెళ్లిరావయ్య

## కరీంనగర్ జిల్లా అంతా వినాయక నిమజ్జనోత్సవాలతో సందడిగా మారింది

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 05,( ప్రజాజ్యోతి)**
కరీంనగర్ జిల్లా అంతా శుక్రవారం వినాయక నిమజ్జనోత్సవాలతో కళకళలాడింది. గత పదిరోజులుగా పలు కాలనీలు, బజార్లు, గ్రామాలలో ప్రతిష్ఠించిన శ్రీ విఘ్నేశ్వరుని ప్రతిమలు భక్తుల ఘనతతో వీధులలో ఊరేగింపుల రూపంలో నదులు, చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయబడ్డాయి."ఓ బొజ్జ గణపయ్య వెళ్లిరావయ్య" అంటూ భక్తులు గోషాలు చేయడంతో వాతావరణం గణపయ్య నినాదాలతో మారుమోగింది. డప్పులు, వాయిద్యాలు, డీజే సౌండ్స్, నృత్యాలతో వాతావరణం పండుగ శోభను దాల్చింది. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు.జిల్లాలోని మానేరు నది ఘాట్‌లు, లోయర్ మానేరు డ్యామ్, వివిధ చెరువులు నిమజ్జన కార్యక్రమాలకు ప్రధాన కేంద్రములుగా నిలిచాయి. స్థానిక పోలీసులు, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, సన్నిహిత గ్రామాల యువజన సంఘాలు కలిసి నిమజ్జనం సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.ప్రతిమల పరిమాణం చిన్నది నుండి భారీదాకా ఉండగా, ఎక్కడ చూసినా గణపయ్య నవరూపాలు దర్శనమిచ్చాయి. పర్యావరణ హిత వినాయక విగ్రహాలు కూడా అధిక సంఖ్యలో ప్రతిష్టించడం విశేషం.పది రోజులపాటు భక్తుల మనసులను ఉత్సాహభరితం చేసిన గణపయ్య, నేడు నదీ జలాలలో కలిసినా "మళ్లీ రాబోయే సంవత్సరం మాకు శుభాలు, సంతోషాలు, ఐశ్వర్యాలు



తీసుకురావాలి" అనే భక్తుల ఆకాంక్షల మధ్య నిమజ్జనం జరిగి, వాతావరణం భక్తిరసమయంగా మారింది.

# వైభవంగా గణనాథుడి శోభాయాత్ర

- భక్తుల జయ జయ ధ్వనుల నడుమ గణపయ్య రథయాత్ర
- జంగిలి సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు
- కోతి రాంపూర్ గ్యాస్ గోదాం గణనాథుడి శోభాయాత్ర

**కరీంనగర్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి**
ఘనంగా నవరాత్రులు పూజలు అందుకున్న కోతిరాంపూర్ గ్యాస్ గోదాం గణనాథుడు శుక్రవారం ఊరేగింపుగా నిమర్జనోత్సవానికి బయలుదేరాడు కరీంనగర్ పరిధిలోని తొమ్మిదవ డివిజన్ కోతి రాంపూర్ లో గల 26 సంవత్సరాలుగా జంగిలి సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో గణనాథుడి వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు శుక్రవారం గణేష్ శోభాయాత్ర భాగంగా నవరాత్రులు పూర్తిచేసుకుని పోతిరాంపూర్ లోని గ్యాస్ గోదాం నుండి మల్కాపూర్ మీదగా ఎన్టీఆర్ చౌరస్తా అలుగునూరు మీదగా మానకొండూరులో ప్రభుత్వం నిర్ణయించిన మానకొండూరు చెరువులో నిమజ్జనానికే గణనాథుడు ఊరేగింపుగా భక్తుల జయ జయ ధ్వనుల నడుమ బయలుదేరాడు ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జంగిలి ఐలేందర్ యాదవ్ జంగిలి సతీష్ యాదవ్ బోడ ప్రసాద్ గూడ గణేష్ జంగిలి అనిల్ యాదవ్ రాజేందర్ బండ వేణు ప్రదీప్ పరశురాం మనోజ్ దీపు




బూస శీను శివ అరవింద్ జంగిలి మహేష్ తో పాటుగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కరీంనగర్ లోని కోతి రాంపూర్ లో అతి పెద్ద గణనాథుడు నవరాత్రులు పూర్తి చేసుకొని భారీ ఊరేగింపుగా నిమర్జనానికి బయలుదేరాడు

# జిఎస్టి సవరణ సందర్భంగా ప్రధాన మోడీ చిత్రపటానికి పాలభిషేకం

**కోనరావుపేట: సెప్టెంబర్.05(ప్రజా జ్యోతి):**
జీఎస్టీ సవరణ సందర్భంగా ప్రధాని మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో అత్యవసర వస్తువులపై జిఎస్టి భారాన్ని తగ్గిస్తూ సామాన్య ప్రజలకు స్వదేశీ వస్తు వినియోగంతో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని అన్నారు ప్రధాని మోదీ అధ్యక్షతను జీఎస్టీ కమిటీ సమావేశంలో తగ్గింపును హర్షం వ్యక్తం చేస్తూ కోనరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించామని తెలిపారు ఈ



కార్యక్రమంలో గొట్టే రామచంద్రం తీగల జయశ్రీ రవీందర్ శ్రీనివాస్ వెంకటి బిజెపి నాయకులు పాల్గొన్నారు: కన్నుల పండుగగా గణేషుడి శోభయాత్ర

# రైతులకు యూరియా పంపిణీ



**మంథని, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** మంథని మండలం బట్టుపల్లి డిసిఎంఎస్ లో ఏక్లాస్పూర్ ,ఖానాపూర్ రైతుల కోసం ఏ ఆర్ ఎస్ కె, గోపాల్ పూర్ లో గోపాల్ పూర్, చిన్న ఓదాల , పెద్ద ఓదాల రైతులకి డీసీఎంఎస్ పోతారంలో నాగారం, పోతారం, ఉప్పట్ల విలోచవరం, లో ఉన్న రైతులకు యూరియా పంపిణీ చేస్తామని ఏడిఏ అంజని తెలిపారు. మొత్తం 30 మెట్రిక్ టన్నుల 600 బస్తాల పంపిణీ చేయబడుతుందన్నారు. గ్రామంలో ఎవరికైతే ఏ ఆర్ ఎస్ కె డి సి ఎం ఎస్ కేంద్రాలు, అందుబాటులో లేని గ్రామాల కు చెందిన రైతులు పర్మిట్స్ రాయించుకోగలరు వారికి సోమవారం మంథని మండలంలో గ్రామాల వారిగా కేటాయించిన డీలర్ షాపులో పంపిణీ చేయబడుతుందని తెలిపారు.

# సంప్రదాయ పద్ధతిలో గణేష్ నిమర్జనం

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్05, ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణంలో గణేష్ నిమర్జనం వేడుకలను హిందు సంప్రదా యం పద్ధతిలో మహిళలు అందరూ మంగళ హారతులతో నిమర్జన వేడుకలు బ్రహ్మానడంగా నిర్వహించారు ఈ వేడుకలను చూస్తు పట్టణ ప్రజలు సంతోషాన్ని వ్యక్త పరిచారు పట్టణ ప్రజలు మాట్లాడుకుంటూ ఇలా సంప్రదాయం గా వేడుకల్ని నిర్వహించుకుంటే సౌండ్ పొలిషన్ తగ్గి అందరూ ఆనందం గా ఉంటారని తెలిపారు

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిరాలిగా శోభారాణి

**మెట్‌పల్లి, సెప్టెంబర్ 5,ప్రజాజ్యోతి ప్రతినిధి :**



సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం లో మెట్ పల్లి డివిజన్ లోని ఇబ్రహీంపట్నం మండలం నుండి కోజన్ కొత్తూరు మండల ప్రజా పరిషత్ స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ ఆంగ్ల ఉపాధ్యా యురాలుగా ఎఫ్ఎసి విధులు నిర్వహిస్తున్న సిహెచ్.శోభారాణి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎన్నికైన సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి బండారి మధు హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం జిల్లా ఉత్తమ ఉపాధ్యయురాలు శోభారాణి కి శు భాకాంక్షలు తెలిపారు.

# జగిత్యాల లో ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్లు

## గణేశ్ నిమజ్జనోత్సవం బందోబస్తు లో ఎస్పీ అశోక్ కుమార్

## హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో రెండవ జిల్లా జగిత్యాల



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్05, ప్రజాజ్యోతి**
జగిత్యాల జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జనోత్సవం బందోబస్తులో ట్రాన్స్‌జెండర్‌లచే ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో ఇలాంటి ముఖ్యమైన ప్రజా సేవా కార్యక్రమ బాధ్యతల్లో ట్రాన్స్‌జెండర్‌లను చేర్చిన రెండవ జిల్లా జగిత్యాలగా నిలిచిందని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గణేశ్ నిమజ్జన బందోబస్తులో ట్రాన్స్‌జెండర్‌లను భాగస్వామ్యం చేయడం వల్ల సమాజంలో ప్రతి వర్గానికీ గౌరవం, మర్యాద, సమానత్వం అందించే మంచి సందేశం వెళ్తుంది అని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు తమదైన జీవనశైలిలో ఉండే వీరికి సమాజంలో వివక్షను పోగొట్టడానికి ట్రాఫిక్ వీధుల్లోకి తీసుకోవడం జరిగింది అని అన్నారు ట్రాఫిక్ నియంత్రణలో 11 మంది ట్రాంజెండర్లు ట్రాఫిక్ విదులు నిర్వహించడం జరుగు తుందని అన్నారు హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో ఇలాంటి బాధ్యతల్లో ట్రాన్స్‌జెండర్‌లను చేర్చిన రెండవ జిల్లా జగిత్యాలగా నిలిచిందని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.

## శాంతియుతంగా వినాయక నిమజ్జనం

గొల్లపల్లి, సెప్టెంబర్ 5, ప్రజాజ్యోతి



గొల్లపల్లి మండలంలో వినాయక నిమజ్జనం అత్యంత ఘనంగా, శాంతియుతంగా ప్రజల సహకారంతో విజయవంతమైంది. భక్తిశ్రద్ధలతో ప్రతి ఇంటి నుంచి పాల్గొన్న గ్రామస్థులు సామూహికంగా గణనీయమైన ఐక్యతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం సనాతన ధర్మ ఆచారవ్యవహారాల ప్రకారం సాగింది. వినాయక విగ్రహాన్ని గౌరవంతో, పూజలతో నది జలాల్లో నిమజ్జనం చేయడం అనేది హిందూ సనాతన సంప్రదాయానికి చిహ్నం. ధర్మశాస్త్రాల ప్రకారం దైవారాధన పూర్తి అయిన తర్వాత విగ్రహాన్ని పునఃప్రకృతిలో కలపడం ద్వారా 'యథాగతం యథాస్థానం' అనే సూత్రం పాటించబడుతుంది. ఈ సూత్రం ప్రకారం భక్తులు మట్టి విగ్రహాన్ని మట్టిలో కలిపి ప్రకృతిని కాపాడే భావనతో నిమజ్జనం చేశారు. కార్యక్రమం మొత్తం చట్టపరమైన నియమ నిబంధనలకు అనుగుణంగా జరిగింది. పోలీసు శాఖ రూపొందించిన మార్గదర్శకాలను ప్రజలంతా కచ్చితంగా పాటించారు. ముఖ్యంగా సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎం.కృష్ణసాగర్‌రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎటువంటి అవాంతరం లేకుండా శాంతి భద్రతా వాతావరణం నెలకొంది. బందోబస్తు ఏర్పాట్లలో పోలీసులు క్రమశిక్షణతో పనిచేయడం, ప్రజలలోనూ అదే విధమైన క్రమశిక్షణ కనిపించడం గొల్లపల్లి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. సనాతన ధర్మంలో "ధర్మో రక్షతి రక్షితః" అనే సూత్రం ఉంది. ధర్మాన్ని అనుసరించిన సమాజాన్ని ధర్మమే కాపాడుతుంది. ఈ కార్యక్రమంలో ప్రజలు ధర్మాన్ని పాటించి, చట్టాన్ని గౌరవించి నిమజ్జనం జరిపారు. ఇది గొల్లపల్లి గ్రామ ప్రజల సంస్కారం, ఆచార విధానం, చట్టానుసరణకు నిదర్శనం. ఏ చిన్న విఘాతం లేకుండా, సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షిస్తూ వినాయక నిమజ్జనం విజయవంతంగా పూర్తవ్వడం సనాతన ధర్మం మరియు చట్ట పరిరక్షణకు మాదిరిగా నిలిచింది. ఈ విధంగా గొల్లపల్లి ప్రజలు కలసికట్టుగా వ్యవహరించడం వలన సనాతన ధర్మ విలువలు, చట్ట పరిరక్షణ విలువలు ఒకే సమయంలో ప్రతిఫలించాయి. ప్రజల ఐక్యత, పోలీసుల క్రమశిక్షణ, చట్టం పట్ల గౌరవం కలిసినపుడు సమాజంలో శాంతి భద్రతలు స్థిరపడతాయని ఈ వినాయక నిమజ్జనం మరోసారి స్పష్టం చేసింది.

## వాణినగర్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం



జగిత్యాల టౌన్, సెప్టెంబర్05,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని వాణినగర్ ఆర్య వైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బెస్ట్ కపుల్ అవార్డ్ వాణి నగర్ కి చెందిన నీల నవీన్ జ్యోతి వారు గెలుపొందారు వీరిని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు

## బాలకిషన్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ కుంకుమ పూజ

మెట్ పల్లి, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి ప్రతినిధి :



పట్టణంలోని బాలకిషన్ నగర్ కాలనీలో, బాలకృష్ణ నగర్ వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు, తోట ప్రసాద్ పటేల్, బాలకృష్ణ నగర్ కమిటీ అధ్యక్షులు, తోట ప్రవీణ్ పటేల్ ఆధ్వర్యంలో ,వినాయక మండపంలో వినాయక నవరాత్రులు భక్తితో సాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం వారం వినాయకుడి దగ్గర ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల కిషన్ నగర్ వినాయక ఉత్సవ కార్యనిర్వహణ కమిటి సభ్యులు, మహిళ భక్తులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య సంఘం గణపతి నవరాత్రి ఉత్సవాలు విజయవంతం

### భక్తి, ఐక్యత, సనాతన విలువలతో నిండిన నిమజ్జన మహోత్సవం



**గొల్లపల్లి, సెప్టెంబర్ 05, ప్రజాజ్యోతి**

గొల్లపల్లి పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అద్భుతంగా, సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించబడ్డాయి. సంఘం అధ్యక్షులు శ్రీ అనంతుల భూమయ్య నాయకత్వంలో ప్రతీ దినం విశేషంగా ఏర్పాట్లు జరగగా, తొమ్మిది రోజులపాటు జరిగిన కార్యక్రమాలన్నీ భక్తులను ఆధ్యాత్మికానంద దంలో ముంచెత్తాయి. ఉదయం మంగళహార తులతో ప్రారంభమైన ప్రతి రోజూ, ప్రసాదం పంపిణీ అనంతరం భజనలతో కట్టిపడేసింది. భజనల అనంతరం అందరికీ సమిష్టిగా భోజనం వడ్డించబడింది. సాయంత్రం స్నాక్స్ అనంతరం భక్తిగీతాలు, సత్సంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగి, తిరిగి భజనలతో రాత్రి పూట ముగిసేవి. ఈ క్రమంలో ప్రతి కుటుంబం ఉత్సవాల్లో భాగస్వామ్యం కావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మికత, భక్తి వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా అధ్యక్షుడు శ్రీ అనంతుల భూమయ్య అందించిన సేవలు విశేషం. నవరాత్రి ఉత్సవాల ప్రతి దశలోనూ ఆయన నిబద్ధతతో పర్యవేక్షణ చేసి అన్ని ఏర్పాట్లను విజయవంతంగా సమన్వయం చేశారు. చివరగా, గణపతి నిమజ్జన మహోత్సవం ఘనంగా జరిగింది. పట్టణ ప్రజలంతా ఒకే కుటుంబంలా కలిసి నిమజ్జనంలో పాల్గొని "గణపతి బప్పా మోరియా" నినాదాలతో వీధులు మారుమోగించారు. అనంతరం జరిగిన సత్కార కార్యక్రమంలో సంఘ సభ్యులందరినీ సత్కరించి, అధ్యక్షుడు శ్రీ అనంతుల భూమయ్య గారి సమగ్ర సేవలను కృతజ్ఞతాపూర్వకంగా సన్మానించారు. ఈ ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక పరవశమే కాకుండా, సమాజ ఐక్యతకు, సనాతన ధర్మ విలువలకు ప్రతీకగా నిలిచాయని భక్తులు భావించారు.

# గంగమ్మ ఓడికి ఘణనాథుడు

### సంప్రదాయ పద్ధతిలో గణేష్ నిమజ్జనం సనాతన విలువల స్ఫూర్తి



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 05, ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణములో శుక్రవారం రోజున గణపతిల నిమర్జనం ఘనంగా నిర్వహించారు పట్టణ ప్రజలు తాము ప్రతిష్టించిన విగ్రహలను స్థానిక చింతకుంట చెరువులో నిమర్జనంను భక్తి భావంతో బజానలతో ఊరేగింపుగా సంప్రదాయం గా వెళ్లి నిమర్జనం చేశారు ఈ నిమర్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వారు పటిష్టమైన బందోస్తు ఏర్పటు చేశారు గణేష్ నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు సంప్రదాయ పద్ధతిలో జరగడం అనంతరం నిమజ్జన మహోత్సవం జరగడం పట్టణమంతా ఒక పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఈ తొమ్మిది రోజులలో ప్రతి గణపతి మండపంలో భక్తులు ఒక చోట చేరి వేద మంత్రాలతో, పూర్వీకుల పద్ధతులతో పూజలు జరిపారు. చిన్నా పెద్దా అందరూ పాల్గొన్న భజనలు, హారతులు పట్టణ వీధులన్నింటిని ఆధ్యాత్మికతతో నింపాయి ఈ గణపతి నవరాత్రిల ఉత్సవాల ప్రత్యేకత ఇది కేవలం విగ్రహం ముందు పూజలు చేయడం కాదు అది ఒక సామూహిక ఆధ్యాత్మిక శిక్షణ ప్రతీ ఉదయం వేద పారాయణం ప్రతి సాయంత్రం భజనల గానం సత్సంగాల్లో జ్ఞానభరితమైన చర్చలు ఇవన్నీ కలిసి భక్తులకు లోతైన ఆధ్యాత్మిక అనుభూతినికలిగిస్థాయి కుటుంబాలుగా వచ్చి కూర్చోవడం వల్ల ఐక్యత పెరుగుతుంది, పిల్లలు పెద్దలతో కలిసి భజనలు పాడడం వల్ల వారిలో భక్తి బీజం నాటబడి అభివృద్ధి కి తోడుపడుతుంది. విగ్రహ నిమజ్జన సమయానికి పట్టణంలోనిమహిళలు మంగళహారతులతో ముందుండగా, యువతులు, చిన్నారులు ఆనంద కేరింతలతో గణపతి బప్పా మోరియా అంటూ నినదించారు. ఈ సందర్భంలో పట్టణ ప్రజలు ఒకే కుటుంబం లా కలిసిపోవడం సనాతనధర్మంలోని సమాజబంధంను బలపరిచింది సౌండ్ పొల్యూషన్ మద్యం వంటి దుష్ప్రవర్తనల నుండి దూరంగా సంప్రదాయ పద్ధతిలో నిమజ్జనం జరగడం అందరికి సంతోషాన్ని కలిగించింది సనాతన ధర్మం కేవలం ఒక మతపరమైన పద్ధతి మాత్రమే కాదు అది జీవన మార్గదర్శక శాస్త్రం గణేష్ నవరాత్రి ఉత్సవాల ద్వారా సమాజంలోని చిన్నారులు భక్తిని యువత వినయాన్ని మహిళలు ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించుకుంటారు. భజనలు మనసును శాంతపరచి ఐక్యతను పెంచుతాయి. ఈ తొమ్మిది రోజులలో ప్రతి ఒక్కరు తమలోని చెడు అలవాట్లను తొలగించి, మంచి ఆలోచనలను అలవర్చుకునే అవకాశం పొందుతారు. సనాతన ధర్మాన్ని యువత రక్తంలో నింపగలిగితే సమాజం పటిష్ఠంగా నిలుస్తుంది అని జి. వి. కుమార్ సనాతన ధర్మం గురించి మాట్లాడుతూభజనల ప్రభావం ప్రత్యేకంగా చెప్పుకోవాలి పాడిన వారు గానీవిన్నన్న వారు గానీ ఒకే తరంగంలో లీనమై ఆధ్యాత్మిక పరమానందాన్నిపొందుతారుభజనలు పాడిన చిన్నారుల కళ్ళలో కనిపించిన భక్తి కాంతి వారి భవిష్యత్తు జీవితానికి శాశ్వత మార్గదర్శకం అవుతుంది పెద్దలు భజనలలో పాల్గొనడం చూసి పిల్లలు భక్తిని సహజంగానే అలవరచుకుంటారు.నవరాత్రి ఉత్సవాలు సామూహిక కలయికకు కూడావేదికఅవుతాయి. వేర్వేరు వృత్తులవారు, వేర్వేరు వర్గాలవారు ఒకే చోట చేరి ఒకే భజనలో పాల్గొనడం సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంచుతుంది. భక్తి అనేబంధమనుషులనుకలుపుతుంది భజన చేయడం వలన ఆరోగ్యం ఉండి అలాగే చప్పట్లు ద్వారా స్పర్శ తగిలి శరీరంలోని అన్ని అవయవాలు సంకోచం చెంది ఆరోగ్యం గా వుంటారు ఇలాంటి ఉత్సవాలు సమాజంలోని విభేదాలను కరిగించి ఒక కొత్త ఆత్మీయ వాతావరణాన్ని కలిగిస్తాయి.పర్యావరణ పరిరక్షణలో కూడా ఈ ఉత్సవాలకు ప్రాముఖ్యత ఉంది సహజ మట్టి విగ్రహాలే ఉపయోగించడం, సంప్రదాయ పూలతోఅలంకరించడం, ధ్వని కాలుష్యం లేకుండా హారతులు ఇవ్వడం వంటివి భవిష్యత్తు తరాలకు ఒక మంచి పాఠం. నిమజ్జనం సమయంలో 'ప్రకృతి దేవతను గౌరవించడం కూడా సనాతన ధర్మం భాగమే' అనే సూత్రాన్ని ప్రజలకు గుర్తు చేశారు. ఈ తొమ్మిది రోజుల పూజలు, భజనలు, సత్సంగాలు, సమాజ కలయికలు అన్నీ కలిపి గణపతి నిమజ్జనం ఒక ఆధ్యాత్మిక పండుగకు మాత్రమే ముగింపు కాదని, అది మన జీవితంలో కొత్త ఆరంభమనిభక్తులువిశ్వసిస్తున్నారు నిమజ్జనం సమయంలో గణపతిని జలములో ఉంచినా, మన హృదయంలో ఆయన నిలిచిపోతాడు. ఆ హృదయంలోని గణపతి మనకు జ్ఞానం, వినయం, ఐక్యత, ధర్మం అనే బలాలను నిరంతరం అందిస్తాడు.

# మనిషి యొక్క జీవితాన్ని తీర్చిదిద్దే శాశ్వత శక్తి ఒక గురువు మాత్రమే

**జగిత్యాల, సెప్టెంబర్05,ప్రజాజ్యోతి**
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంలో గురువుల మహత్తును మనమందరం మరోసారిస్మరించుకోవడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు రాజకీయ నాయకత్వం మారినప్పుడు వారిని మాజీ పదవుల ద్వారా పిలుస్తారు. ఒక ప్రధానమంత్రి పదవి వీడితే మాజీ ప్రధాని అంటారు, ముఖ్యమంత్రి పదవి ముగిసినా మాజీ సీఎం అంటారు, ఎమ్మెల్యే లేదా ఎంపీ ఓటమి చెందినా లేదా పదవి కోల్పోయినా వారిని మాజీ ఎమ్మెల్యే లేదా మాజీ ఎంపీ అని సంబోధిస్తారు. మంత్రిత్వం కోల్పోయిన వారికి మాజీ మంత్రి అనే బిరుదే మిగులుతుంది. కానీ గురువుల స్థానం మాత్రం భిన్నం. ఒక ఉపాధ్యాయుడు పదవీ విరమణ చేసినా, కాలగమనంలో మారినా, ఒక విద్యార్థి ఆయనను ఎప్పటికీ మాజీ టీచర్ అని పిలవడు ఆయనకు ఆ గౌరవం జీవితాంతం నా టీచర్ అనే అజరామరమైన పేరుగా నిలిచిపోతుంది ఈ ప్రత్యేకతే గురువు గొప్పతనం ఆయన ఇచ్చిన జ్ఞానం, స్ఫూర్తి, విలువలు, మార్గదర్శనం విద్యార్థుల మనసుల్లో ఎప్పటికీ చెరగని ముద్రగా నిలుస్తాయి ఒకసారి నేర్పిన బోధన అందించిన ప్రేరణ మనసును మార్చేస్తుంది.దానిని కాలం ఎప్పటికీ కుదిపేయలేదు. గురువు విద్యార్థి బంధం రక్త సంబంధాన్ని మించిన ఆత్మీయత కలిగినదే మనిషి జీవితం పుట్టుకతోనే గురువు స్పర్శను పొందుతుంది మొదటి గురువులు తల్లిదండ్రులే.అమ్మ చే మొదటి అక్షరాలు, నాన్న చే మొదటి నడక నేర్చుకుంటాం వారి సదుద్దేశ పాఠాలే మన జీవితానికి పునాది కానీ పాఠశాలలో అడుగుపెట్టిన తర్వాత మిగతా జీవనయానానికి మార్గదర్శకులవుతారు. ఉపాధ్యాయులు వారు కేవలం పాఠ్యాంశాలు చెప్పేవారు మాత్రమే కారు మనలోనివ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దేవారు.గురువుల బోధనలో శాస్త్రం ఉంటుంది శాంతి ఉంటుంది శాశ్వత విలువలు ఉంటాయి గురువుఇచ్చేపాఠంమానవత్వానికి, నైతికతకు నిజాయితీకి దారితీస్తుంది ఆయన చూపే మార్గం సత్యాన్వేషణతో పాటు సమాజం పట్ల కర్తవ్యాన్ని గుర్తు చేస్తుంది.ఉపాధ్యాయులు లేకుంటే ఈ ప్రపంచానికి వెలుగులేదు తారలు ఆకాశంలో మెరవడం ఎలాగో గురువులు సమాజంలో జ్ఞానాన్ని ప్రసరింపజేస్తూ తరతరాలకు వెలుగునందిస్తారు గురువుల పాత్ర తాత్కాలికం కాదు అది జీవితాంతం నిలిచేది. అందుకే విద్యార్థులు గురువులను ఎప్పటికీ “నా టీచర్” అని గౌరవిస్తారు. ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ గురువులను కృతజ్ఞతతో స్మరించుకున్నారు వారి కృషి వలననే మనం ఉన్నామనే సత్యాన్ని మరువకూడదు. ఉపాధ్యాయుల మహత్తు వర్ణించలేనిది. వారి పట్ల గౌరవం చూపడం, వారు చూపిన మార్గంలో నడవడం నిజమైన శ్రద్ధాంజలి. ప్రతి తల్లి తండ్రి మనకు మొదటి గురువులు, ప్రతి ఉపాధ్యాయుడు మన జీవితాన్ని తీర్చిదిద్దిన శాశ్వత శక్తి. వారిని వందనం చేయడం మన కర్తవ్యం.



**సి హెచ్. కాసి విశ్వనాథ్**
**ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, తెలంగాణ బ్రాంచ్**

# పిఆర్ టియు తెలంగాణ ములుగు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కొయ్యడ సురేందర్, పోరిక రామన్న నాయక్,**

**- మహిళా జిల్లా అధ్యక్షురాలుగా బానోత్ రాజేశ్వరి ఏకగ్రీవ ఎన్నిక**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా కేంద్రంలో శుక్రవారం పిఆర్ టియు తెలంగాణ ములుగు జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు.అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి పిఆర్ టియు తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రౌతు రాజు ఎన్నికల అధికారిగా పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు.పి ఆర్ టి యు ములుగు జిల్లా అధ్యక్షుడిగా కొయ్యడ సురేందర్,ప్రధాన కార్యదర్శి గా పోరిక రామన్న నాయక్, మహిళా జిల్లా అధ్యక్షురాలుగా బానోత్ రాజేశ్వరిలను ప్రకటించారు.ఈ సందర్భంగా రౌతు రాజు మాట్లాడుతూ..నూతన కార్యవర్గం క్షేత్రస్థాయిలో పనిచేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు.అధ్యక్షుడు కొయ్యడ సురేందర్ మాట్లాడుతూ..వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి నాయకత్వంలో సంఘం ప్రతి జిల్లాలో బలపడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.నూతనంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పోరిక రామన్న నాయక్ మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేసే క్రమంలో ప్రతి మండలంలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తూ ఎక్కువ మంది ఉపాధ్యాయులను సంఘ కార్యకలాపాల్లో పాల్గొనే విధంగా కార్యా చరణను ఏర్పాటుచేస్తామని అన్నారు.అనంతరం ములుగు జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గంలోకి రాష్ట్ర సహా అధ్యక్షుడిగా ఎన్నికైన పర్వతాల సతీష్ కుమార్ ను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఇర్పవడ్ల కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా సారంగపాణి, జిల్లా ఉపాధ్యక్షుడిగా దయ రాజు రమేష్,మహిళా జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా సుజాత,మహిళా జిల్లా ఉపాధ్యక్షులుగా చందన, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భారతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గం ఎన్నిక అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పిఆర్ టియు తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రజిత,వెంకటలక్ష్మి, భారతి,చందన,సుజాత,రమణమ్మ, సారంగపాణి,రాకేష్,సతీష్ కుమార్,రాజేశ్వరి,రమేష్ లను జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా పిఆర్ టియు తెలంగాణ అవార్డులు అందజేయడం జరిగింది.



# హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం : ప్రశంసించిన డిసిపి

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :**
జనగామ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మిలాద్ ఉన్ నబీ సాస్ జయంతి సందర్భంగా హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా జనగామ డిసిపి రాజ మహేంద్ర నాయక్ పాల్గొన్నారు. రక్త దాన శిబిరంలో సుమారు 50 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్త దాన చేశారు. వారికి సర్టిఫికెట్స్ అందచేసిన డిసిపి ఈ నేపథ్యంలో సీఏపిఎస్ఎస్ జాతీయ సలహాదారులు దళితరత్న మల్లీగారి రాజు 96వ సారీ రక్తదానం చేసి మానవత్వానికి ప్రతికగా తన ఖ్యాతిని చాటించుకున్నారు. ఈ సందర్భంగా జనగామ డిసిపి వారిని అభినం దించి రాబోయే తరానికి మార్గదర్శకంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సేవ గుర్తింపు పొందుతుందని వారిని ప్రశంసించారు.




# కన్నుల పండుగగా గణేషుడి శోభయాత్ర గంగ మాత ఒడికి చేరిన గణపతి



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):**
గణపతి నవరాత్రి వేడుకలు మండలంలో అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. తొమ్మిది రోజులు వివిధ రకాల పూజలు అందుకున్న గణనాథులు శుక్రవారం భాజ భజంత్రీలు డబ్బు చప్పుళ్ల మధ్య భజనలు సంకీర్తనలతో ఊరేగింపు నిర్వహించారు. మండలంలో నెలకొల్పిన గణనాధులకు మంగళహారతులతో మహిళలు వీడ్కోలు పలికారు పురవీధుల గుండా శోబయాత్రకు పెద్ద సంఖ్యలో యువత మహిళలు చేరుకొని కోలాటాల మధ్య వేడుకను నిర్వహిస్తూ ఊరేగింపుగా తరలించారు. మహిళలు హారతులు అందించగా వేడుక కనుల పండుగ కొనసాగింది వివిధ దేవాలయాలు ముఖ్య కూడలిలలో నెలకొల్పిన ప్రతిమలను స్థానిక చెరువులో నిమజ్జనం నిర్వహించారు. ఉత్సవ వేడుకలలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు యువత మహిళలు ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై శ్రావణ్ కుమార్ భారీ బందోబస్తు నిర్వహించారు. అనంతరం పెద్ద చెరువులో నిమజ్జనం నిర్వహించారు చెరువు కట్ట వద్ద మున్సిపల్ సిబ్బంది అన్ని వసతులను ఏర్పాటు చేశారు గర్రెపల్లి పిహెచ్ సి ఆధ్వర్యంలో వైద్య సేవ అందుబాటులో ఉంచారు. చెరువులో గజ ఈతగాలను అందుబాటులో ఉంచి నిమజ్జనాన్ని చేపట్టారు. పెద్ద విగ్రహాలకు క్రేన్ ను వినియోగించి చెరువులో నిమజ్జనం చేపట్టారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ను ఏర్పాటు చేశారు.

## కాళేశ్వరంలో ఘనంగా మహాగణపతి నిమజ్జనం

**కాళేశ్వరం, సెప్టెంబర్ 5,ప్రజాజ్యోతి:**
పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని అంతర్ రాష్ట్ర వంతెన గోదావరి వద్ద మహాగణపత్ర నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లాలోని భూపాల్ పల్లి, కాటారం. మహ ముత్తారం. మండలాల తో పాటు వివిధ ప్రాంతాల నుండి కాళేశ్వరం లోని గోదావరి నదిలో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయడానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా నిమజ్జనం ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం ప్రతిష్టంగా చేపట్టింది. కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# వెళ్లి రావయ్యా వినాయక



**పరకాల, సెప్టెంబర్ 05, (ప్రజా జ్యోతి):**పరకాల పట్టణంలో తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగిన వినాయక నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం నాడు గణపయ్య నిమజ్జనంతో ముగిశాయి. పట్టణ ప్రజలు ఎంతో ఉత్సాహం, భక్తి శ్రద్ధలతో నవరాత్రులలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహించి, చివరి రోజు శోభాయాత్రగా గణపయ్యను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కె. నారాయణ, ఏసీపీ సతీష్ బాబు, తహసిల్దార్ విజయలక్ష్మి, సీఐ క్రాంతి కుమార్, మున్సిపల్ కమిషనర్ సుష్మ, ఎంపీడీఓ ఆంజనేయులు, కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పర్యవేక్షణ నిర్వహించారు. అధికారుల కృషితో పరకాలలో నిమజ్జనోత్సవాలు శాంతియుతంగా, భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా సాగాయి.

# చాయ్ బంక్ కేఫ్ ను ప్రారంభించిన భాజపా జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

గంభీరావుపేట సెప్టెంబర్ 5 ( ప్రజాజ్యోతి ): మండలంలో బిజెపి సీనియర్ కార్యకర్త బంగ్లా శ్రీధర్ నూతనంగా చాయ్ బంక్ కేఫ్ ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి గారు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మండల అధ్యక్షులు కోడ రమేష్ మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మరియు మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ బిజెపి సీనియర్ నాయకులు వంతడుపుల సుధాకర్ శేఖర్ పత్తి స్వామి డాక్టర్ సత్యనారాయణ మరియు నాగరాజు పూల్యా నాయక్ దేవేందర్ యాదవ్ చంద్రం యాదవ్ రాజేష్ స్వామి నవీన్ రాజు శ్రీనివాస్ చారి. దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మాపూర్ గణపతి లడ్డు వేలంపాట



: ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి) :ఎల్లారెడ్డిపేట మండలం లోని రాచర్ల తిమ్మాపూర్ లో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిమజ్జనాన్ని కార్యక్రమాన్ని సాయంత్రం నిర్వహించడానికి ముందు గణపతి లడ్డును వేలంపాట పాడగా కొలకాని లచ్చయ్య నరసవ్వ, దంపతులు 3116 /బిరూపాయలను కు దక్కించుకున్నారు .వారికి ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించి .గణేశుని నిమజ్జనాన్ని గంగమ్మ ఒడిలోకి ఊరేగింపుగా ఆదర్శ యూత్ సభ్యులు బుర్ర ధీరజ్, పల్లె సాయి గౌడ్, కొలకాని రాజు ,చందు ,నేలపల్లి పెల్లి /శివ ,,కొలకని రాజు, అక్కాపురం అక్షిత్, జస్వంత్, నవీన్ ,పార్థు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో ఘనంగా గణేశ్ నిమజ్జన ఉత్సవాలు ప్రారంభం

**పాతబజార్ నెంబర్ 1 గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**ఈ కార్యక్రమంలో కరీంనగర్ శాసనసభ్యులు**

**గంగుల కమలాకర్ కరీంనగర్ సిపి గౌస్ కలెక్టర్ ప్రమీల సత్పతి పాల్గొనడం జరిగింది**

**పశాంత వాతావరణంలో గణనాథులను నిమజ్జనం చేయాలని కోరిన కేంద్ర మంత్రి**



కరీంనగర్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి: కరీంనగర్ లో ఈరోజు సాయంత్రం ఘనంగా గణేశ్ నిమజ్జనోత్సవాలు ప్రారంభమయ్యాయి. నగరంలోని పాతబజార్ వద్ద ఏర్పాటు చేసిన నెంబర్ 1 గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాతే గణేశ్ నిమజ్జన ఉత్సవాలు ప్రారంభం కావడం ఆనవాయితీ. 1946లో ప్రారంభమైన ఈ సాంప్రదాయం నేటికీ కొనసాగుతోంది. అందులో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కొద్దిపేపటి క్రితం కరీంనగర్ పాతబజార్ నెంబర్ 1 గణేష్ మండపం వద్దకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, భక్తులు వినూత్న రీతిలో బండి సంజయ్ కు స్వాగతం పలికారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో విధులు నిర్వహించిన పోలీసులను శాలువా కప్పి సన్మానించారు. అక్కడి నుండి నేరుగా కరీంనగర్ లోని టవర్ సర్కిల్ వద్దకు విచ్చేసి పూజల్లో పాల్గొన్నారు. మరోవైపు టవర్ సర్కిల్ వద్దకు భారీగా భక్తులు తరలివచ్చారు. యువకులు, చిన్నారులతో టవర్ సర్కిల్ కోలాహలంగా మారింది. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలతో టవర్ సర్కిల్ సందడిగా మారింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా పూజలు అందుకున్న వినాయకుడు ఈరోజు కరీంనగర్ లో నిమజ్జన ఉత్సవాలకు సిద్ధమయ్యారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. గత 79 సంవత్సరాలుగా పాతబజార్ లోని నెంబర్ 1 వినాయకుడికి పూజలు చేసిన తరువాతే మిగిలిన గణేశ్ విగ్రహాలన్నీ టవర్ సర్కిల్ మీదుగా నిమజ్జనోత్సవాలకు వెళ్లడం సాంప్రదాయంగా వస్తోంది. ఈసారి గణేశ్ మండపాల సంఖ్య పెరిగింది. ప్రతి ఇంట్లో, అపార్ట్ మెంట్లలోనూ గణేశ్ విగ్రహాలను ప్రతిష్టించారు. భక్తియుత వాతావరణంలో జై గణేశ్, జై శ్రీరాం, భారతమాతాకీ జై నినాదాల మధ్య ప్రశాంతంగా నిమజ్జన ఉత్సవాలను జరుపుకుందాం. దయచేసి తప్పుడు ప్రచారాలను నమ్మకండి. పోలీసులు, అధికారులకు సహకరించాలని కోరుతున్నా.

# ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 5: కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఉపాధ్యాయుడు అంబాల తిరుపతిని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మార్కండేయ దేవాలయం ముందు శాల్వలతో శుక్రవారం రోజున ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు మాజీ సర్పంచులు మాదాసి సతీష్ ఆడెపు శ్రీదేవి రాజు మాజీ ఎంపిటీసీ బంగారు రమేష్ ఎనగంటి రవి గోలి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక నిమజ్జన ఉత్సవం



చొప్పదండి,సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణంలో కొలువై నవరాత్రులు పూర్తి చేసుకున్న గణనాథులకు మండల హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గత 12 సంవత్సరలుగా హిందూ సంస్కృతి సాంప్రదాయలను కాపాడే విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి, విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ఎన్నం మునీందర్, నాయకులు కటుకం మల్లిఖార్జున్, మొలుమూరి రమేష్, దండే సత్యానందం, దండే మహేష్, సంగ నరేష్, గుండేటి శివ శంకర్, అనుకారి సాయికృష్ణ, చల్ల అనూష్, చిలుకునూరి మహేష్, గంగు సంపత్, జాగిరి రాజేందర్, హనుమాన్ భజన మండలి సభ్యులు చీకట్ల లచ్చయ్య, దండే రవీందర్, వడ్లూరి సుధాకర్, గడ్డం రమేష్, దుంపేటి కొండయ్య, స్వర్గం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవ కార్యక్రమాల్లో ముందంజ చైతన్య యూత్



తంగళ్ళపల్లి సెప్టెంబర్ 5:( ప్రజా జ్యోతి): తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్ హాజరయ్యారు. గణనాధునికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చైతన్య యూత్ సభ్యులు గ్రామంలోని చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు అభినందించారు. గ్రామంలోని చైతన్య యూత్ కి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అసాని మహిపాల్ రెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు రాగిపల్లి కృష్ణారెడ్డి, లు చైతన్య యూత్ అధ్యక్షులు బూర వంశి కృష్ణ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పాముకాటుతో బాలిక మృతి



**చొప్పదండి, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం వెదురుగట్టకు చెందిన గర్వంద దీప్తిక (12) అనే బాలిక శుక్రవారం పాము కాటుతో మరణించినట్లు పోలీసులు తెలిపారు. ఏడవ తరగతి చదువుతున్న దీప్తిక తమ కిరాణా దుకాణంలో ఉండగా విష సర్పం ఒకటి తన కుడికాలు మడిమపై కాటు వేసినట్లు తెలిపారు. వెంటనే నగునూరులోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## మానవత్వం చాటుకున్న రిజర్వ్ ఇన్స్పెక్టర్ రమేష్.

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన తల్లి-కొడుకు ద్విచక్రవాహనంపై కరీంనగర్ వైపు వెళ్తుండగా, వెంకట్రావుపల్లి గ్రామ శివారులో వారి వాహనం అదుపుతప్పి పడిపోవడంతో తలకు గాయాలు అయ్యాయి.ఆ సమయంలో డ్యూటీలో భాగంగా అటు వైపు వెళ్తున్న రిజర్వ్ ఇన్స్పెక్టర్ రమేష్ వారిని గమనించి,తన వాహనాన్ని ఆపి హుటాహుటిన తన వాహనంలో కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో అంబులెన్స్ చేరుకోవడంతో వారిని అందులో ఎక్కించి కరీంనగర్ ఆసుపత్రికి తరలించేలా సకాలంలో చర్యలు తీసుకొని మానవత్వం చాటుకున్నరు.



## ఘనంగా స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ జయంత్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 5:** స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని అమర్ నగర్ చౌరస్తా వద్ద గల సర్వేపల్లి విగ్రహానికి ఉపాధ్యాయులతో స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్ లో పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ గొప్పతనాన్ని వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలను ప్రజలకు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. తదుపరి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు గౌరవ ఎమ్మెల్యే ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్స్ సంఘం సభ్యులు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బురఖాతో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్




**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 05,ప్రజాజ్యోతి:** బు రఖాతో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను శుక్రవారం కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు,ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మకల్ చల్మెడ ఆసుపత్రిలో గురువారం ఇద్దరు బురఖా వేసుకున్న వ్యక్తులు వాష్ రూంలో మహిళ మెడలోంచి బంగారు ఆభరణాలు చోరీ చేసేందుకు యత్నించారు. మత్తు వచ్చేందుకు స్ప్రే చేసినప్పటికీ బాధితురాలు తేరుకుని అరవడంతో సమీపంలోనే ఉన్న పేషెంట్లు, అటెండెంట్లు అక్కడకు చేరుకున్నారు. దీంతో బురఖా వేసుకున్న వ్యక్తులు ఇద్దరూ కూడా చల్మెడ ఆసుపత్రి నుండి తప్పించుకుని పరార్ అయ్యారు. ఈ మేరకు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం నిందితులను అరెస్ట్ చేశారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన ఎండీ మిరాజున్నీసా (39), చిప్ప సాయినాథ్ (24)లుగా గుర్తించిన పోలీసులు వారిని 24 గంటల్లోగానే అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు,

# గణేష్ నిమజ్జనం కోసం పటిష్టమైన భద్రత

## పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 05,ప్రజాజ్యోతి:** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం తెలిపారు. గణేష్ శోభాయాత్ర మరియు నిమజ్జనం కోసం దాదాపు 867 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, %చీజజ% క్యాడెట్లు మరియు వాలంటీర్లను విధుల్లో నియమించినట్లు ఆయన చెప్పారు.ఈ బందోబస్తులో ఇద్దరు అడిషనల్ డీసీపీలు, ఐదుగురు ఏసీపీలు, 20 మంది ఇన్స్పెక్టర్లు, 40 మంది ఎస్ఐలు, 350 మంది కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు, 100 మంది హోంగార్డులు, 150 మంది %చీజజ% క్యాడెట్లు మరియు 200 మంది వాలంటీర్లు పాల్గొంటున్నారు.పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం అస్త్ర కన్వెన్షన్ హాలులో పోలీసు అధికారులకు నిర్వహించిన బ్రీఫింగ్‌లో పలు సూచనలు చేశారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు విధులు కేటాయించిన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. నగరంలోని సున్నితమైన ప్రాంతాల్లో పటిష్ట భద్రతతో పాటు, రూఫ్‌టాప్ సెక్యూరిటీని కూడా ఏర్పాటు చేశారు.నిఘా కోసం ఇప్పటికే మున్సిపల్ శాఖ ఏర్పాటు చేసిన 750 కెమెరాలతో పాటు, పోలీస్ శాఖ అదనంగా 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. ఈ కెమెరాల దృశ్యాలను నిరంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షిస్తున్నారు.అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి, నిమజ్జన ప్రాంతాల్లో అగ్నిమాపక శాఖ ఈతగాళ్లను, లైఫ్ జాకెట్స్, లైఫ్ బోయ్స్ మరియు మొబైల్ బైక్‌లతో సిద్ధంగా ఉంది. వైద్య అధికారులు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూసేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది కూడా మార్గమధ్యంలో అందుబాటులో ఉంటారని సీపీ తెలిపారు.అన్ని శాఖల అధికారులు (విద్యుత్, వైద్య, అగ్నిమాపక, మున్సిపల్) సమన్వయంతో పనిచేయాలని సీపీ సూచించారు. అదనపు క్రేన్ డ్రైవర్లు, శాంతి సంక్షేమ కమిటీ సభ్యులను కూడా అవసరమైన చోట అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగియడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఆకాంక్షించారు.

# ఓ బొజ్జ గణపయ్య వెళ్లిరావయ్య

## కరీంనగర్ జిల్లా అంతా వినాయక నిమజ్జనోత్సవాలతో సందడిగా మారింది




**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 05,( ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా అంతా శుక్రవారం వినాయక నిమజ్జనోత్సవాలతో కళకళలాడింది. గత పదిరోజులుగా పలు కాలనీలు, బజార్లు, గ్రామాలలో ప్రతిష్టించిన శ్రీ విఘ్నేశ్వరుని ప్రతిమలు భక్తుల ఘనతతో వీధులలో ఊరేగింపుల రూపంలో నదులు, చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయబడ్డాయి."ఓ బొజ్జ గణపయ్య వెళ్లిరావయ్య" అంటూ భక్తులు గోషాలు చేయడంతో వాతావరణం గణపయ్య నినాదాలతో మారుమోగింది. డప్పులు, వాయిద్యాలు, డీజే సౌండ్స్, నృత్యాలతో వాతావరణం పండుగ శోభను దాల్చింది. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు.జిల్లాలోని మానేరు నది ఘాట్లు, లోయర్ మానేరు డ్యామ్, వివిధ చెరువులు నిమజ్జన కార్యక్రమాలకు ప్రధాన కేంద్రములుగా నిలిచాయి. స్థానిక పోలీసులు, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, సన్నిహిత గ్రామాల యువజన సంఘాలు కలిసి నిమజ్జనం సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.ప్రతిమల పరిమాణం చిన్నది నుండి భారీదాకా ఉండగా, ఎక్కడ చూసినా గణపయ్య నవరూపాలు దర్శనమిచ్చాయి. పర్యావరణ హిత వినాయక విగ్రహాలు కూడా అధిక సంఖ్యలో ప్రతిష్టించడం విశేషం.పది రోజులపాటు భక్తుల మనసులను ఉత్సాహభరితం చేసిన గణపయ్య, నేడు నదీ జలాలలో కలిసినా%ొ% "మళ్లీ రాబోయే సంవత్సరం మాకు శుభాలు, సంతోషాలు, ఐశ్వర్యాలు తీసుకురావాలి" అనే భక్తుల ఆకాంక్షల మధ్య నిమజ్జనం జరిగి, వాతావరణం భక్తిరసమయంగా మారింది.

# జీఎస్టీ తగ్గించి సామాన్య ప్రజలకు ఒక పెద్ద గిఫ్ట్

**సామాన్య ప్రజల ఆప్తం భాజపా సర్కార్: మండల బీజేపీ అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు**

**ప్రజల కోసం ఆలోచించే పార్టీ బిజెపి పార్టీ: జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి**

తంగళ్ళపల్లి సెప్టెంబర్ 5: (ప్రజా జ్యోతి): నిత్యవసర వస్తువులపై జీఎస్టీ తగ్గించడం ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ సామాన్య కుటుంబాలకు గొప్ప గిఫ్ట్ ఇచ్చారని మండల బీజేపీ అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి లు పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల కోట్లాది ప్రజలు ఉపశమనం పొందుతారని వారు అన్నారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు కోలా ఆంజనేయులు, బిజెపి జిల్లా కోశాధికారి ఆసాని లింగారెడ్డి, జిల్లా మీడియా అధ్యక్షులు కాసిగంటి రాజు, మండల ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు, ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వాద్, బూత్ అధ్యక్షులు సామల బాల మల్లేశం, నేవూరు సురేష్ రెడ్డి, గోనపెల్లి శ్రీనివాస్, కర్ణ గణేష్, గుర్రం రంజిత్ గౌడ్,



నాగుల శ్రీనివాస్, బొజ్జ అజయ్, జంగం సంతోష్, బందారి మల్లికార్జున్, బోలవేణి అనిల్, మేహార్ కృష్ణ, తడగొండ సురేష్, పోకల శ్రీనివాస్, మోర శ్రీనివాస్, అల్మాస్ పురం పాండు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**తగ్గించిన జిఎస్టి ద్వారా పేద మధ్యతరగతి కుటుంబాలకు న్యాయం జరుగుతుంది**

**బిజెపి మండల అధ్యక్షులు మారం శ్రీనివాస్ రెడ్డి**

ముత్తారం సెప్టెంబర్, 05 (ప్రజా జ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ తగ్గించడంపై హర్షిస్తూ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి హరీశ్‌రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మోడీ చిత్ర పటనికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు, మహిళలకు, యువతకు మరియు దేశంలోని అనేక వర్గాల ప్రజలకు నిత్యావసర సరుకులు తక్కువ ధరకు అందించాలనే ఉద్దేశం తో జి ఎస్టి ని తగ్గించి భారత దేశ చరిత్రలో అతిపెద్ద పన్ను సంస్కరణలను తెచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ కి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ పై తీసుకున్న నిర్ణయం వల్ల ప్రతి పేద మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మారం శ్రీనివాస రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పెయ్యల కుమార్, సీనియర్ నాయకులు మూగ మల్లేష్, గుజ్జ



గోపాల్ రావు, ఇధా రమేష్, దాసరి ప్రశాంత్, దేవునూరి కొమురయ్య,బొడ్డు సారయ్య, దాసరి సృజన్, బియ్యాని శ్రీను, మూగ మధునయ్య,మొగిలి నరేష్, కాసివొజ్జుల మల్లయ్య, పరికిపండ్ల మొగిలి, పెయ్యల సురేష్,అకోజు నవీన్, ఎర్రం అజయ్ కార్యకర్తలు పాల్గొన్నారు..

# బాయ్ బాయ్ గణేష..మల్లెపూడో స్తావ్ గణేశా

**లోకకల్యాణార్థం గణనాధునికి ప్రత్యేక పూజలు.. ఘనంగా మహా**

**గణనాధుని నామస్మరణ తో మారుమ్రోగిన గ్రామాలు**

ముత్తారం సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి): లోకకల్యాణార్థం గ్రామం సుభిక్షంగా ఉండాలని వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల వీధుల్లో యువకులు పెద్దలు భక్తులు వినాయకుని నవరాత్రి పూజలు కుంకుమార్చనలు, అన్నదాన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండల ప్రజలు మహా గణనాధునికి అభిషేక కార్యక్రమాలు కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు. ఓడేడు గ్రామ పురోహితులు నవీన్ శర్మ వేద మంత్రోర్చనలతో గణనాధులకి నవరాత్రుల సందర్భంగా పంచామృత అభిషేకాలు, కుంకుమ పూజలు భక్తుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బి.ఆర్ఎస్ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, శుక్రవారం రోజు నవరాత్రుల చివరి రోజు గ్రామ వీధుల్లోని అన్ని గణపతి దేవుళ్ళను సందర్శించి అన్ని గ్రామాలలో గణపతి నవరాత్రుల పండుగను ప్రజలు సంతోషాలతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది అన్నారు. మండల ప్రజలు గణపతి దేవుని ఆశీస్సులతో పాడి, పంటలు సుఖశాంతులతో చల్లగా ఉండాలని కోరినట్లు వారు తెలిపారు. అనంతరం బస్టాండు సమీపంలోని గల్లీ "కా" గణేష్ మండపాన్ని సందర్శించి విగ్రహ దాత వంగ తిరుపతి ని కిషన్ రెడ్డి గణేష్ మండప నిర్వాహకులు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పోతిపెద్ది కిషన్ రెడ్డి



మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ప్రతీ ఏటా వినాయక నవరాత్రి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రత్యేకంగా మహిళలు దీపారాధన కుంకుమ పూజలు, పంచామృత అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు యువకులు మరింత దైవ భక్తిని ప్రజల్లో నింపుతున్నారన్నారు గ్రామాలు సుభిక్షంగా ఉండేందుకు ఇటువంటి దైవభక్తి కార్యక్రమాలు మరింత దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, ముస్కే సదానందం, నాగుల రాజయ్య, ఇల్లందుల రవీందర్, దాసరి రవీందర్, కెంగర్ల లచ్చులు, ఇల్లందుల శశిధర్ కందికట్ల శంకర్, ఇల్లందుల మహర్షి గౌడ్, ఓగులవేణి ఈశ్వర్, ముస్కే నితిన్, కందికట్ల గణేష్, కందికట్ల అజయ్, భక్తులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి ): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని లైన్స్ క్లబ్ భవనములో శుక్రవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో సేవలందిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి గాలి పెల్లి కృష్ణహరి ,పాశం వెంకటరామారెడ్డి ,కొప్పు లక్ష్మణ్, మిట్టపల్లి ప్రశాంత్, బాలకృష్ణ, మానస, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ బాధ్యులు నంది కిషన్ ,ముత్యాల శ్రీనివాస్ రెడ్డి ,పయ్యావుల రామచంద్రం , సద్ది లక్ష్మారెడ్డి, ముత్యాల కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, ముత్యంరెడ్డి, లింగారెడ్డి, మహదేవ్ ,గొర్రె మల్లేశం, పాటి దేవయ్య ,డాక్టర్ అమరేందర్ రెడ్డి , పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సర్వేపల్లి రాధాకృష్ణ ఉత్తమ సేవలందించినందుకు ఆయనను కొనియాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఆదర్శనీయమని ఆయన ఆదర్శాలు నేటికీ సమాజానికి ఆదర్శనీయంగా మిగిలాయని ,వారి బాటలో ప్రతి ఉపాధ్యాయుడు పయనిస్తే దేశ భవిష్యత్తు విద్యార్థుల భవిష్యత్తు ఆదర్శనీయంగా ముందుకెళ్తుందని వారు కొనియాడారు.

## సాయిబాబా మందిరం గణపతి లడ్డూల వేలం



చొప్పదండి ,సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి): చొప్పదండి సాయిబాబా మందిరంలోని గణపతి లడ్డూల వేలం శుక్రవారం నిర్వహించారు. మొదటి లడ్డు రు.4,100 కు ఆలయ జాయింట్ సెక్రెటరీ మామిడాల వెంకటాద్రి గెల్చుకోగా, రెండో లడ్డు రు.4,000 కు ఆలయ చైర్మన్ గుర్రం హనుమంత రెడ్డి దక్కించుకున్నారు. విగ్రహ దాత కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డికి ఆలయ చైర్మన్ హనుమంత రెడ్డి కలశం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దండే లింగన్న, దూసరాము, దండేలావణ్య, దూస లావణ్య, దూసశారద ,అరుణ, బ్రాహ్మణ పెల్లి లత, పిట్టల లచ్చన్న, దూస లక్ష్మీ నరసయ్య, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, బ్రాహ్మణపల్లి నాగరాజు, కొత్తపెల్లి శ్రీనివాస్, వెంగళ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సేవలు

**జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి): సెప్టెంబర్ 5:పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపయ్య పల్లి గ్రామానికి చెందిన దుర్గం మహేందర్ అనే ప్లంబర్ కార్మికుడు ప్లంబింగ్ పని చేస్తూ కట్టర్ వల్ల అతని ఎడమ పాదం తెగిపోయి లోపల నరాలు కూడా తెగి మొత్తం పాదం నుజ్జు నుజ్జు అవడం జరిగింది. వెంటనే అతనిని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. ఇలాంటి గాయం చాలా జటిలము శస్త్ర చికిత్స చేయడం కూడా చాలా రిస్క్ తో కూడుకున్నది. అయినప్పటికి ఎముకల వైద్య నిపుణులు అయినా డా. కె. శ్రీనివాస్ రెడ్డి త్వరగా స్పందించి ఆ పేషెంట్ కు తెగిన నరాలను అతికించి, విరిగిన ఎముకలను కూడా అతికించడం జరిగిందని తెలిపారు ఇలాంటి అరుదైన కష్టమైన ఆపరేషను మన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేయడం జరిగిందని తెలిపారు పెద్దపల్లి పరిసర ప్రాంత ప్రజలు ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా అరుదైన శస్త్ర చికిత్స చేసిన డా. కె. శ్రీనివాస్ రెడ్డి డా. కృష్ణ వేణిల వైద్య బృందాన్ని అభినందించారు ఈ విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు కూడా వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని తెలిపారు.

## ఆనందోత్సాహాలతో వినాయకుడి నిమజ్జనం

**భక్తి, శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించిన అధికారులు, సిబ్బంది**

**గణనాథుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూజలు**



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ – 05 (ప్రజా జ్యోతి):**
వినాయక నవరతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది వినాయకుడి భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, రాంచందర్, ప్రవీణ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, డీటీసీపీఓ అన్సార్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురువులను గౌరవించడం విద్యార్థుల భవిష్యత్తుకు పునాది




**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి ):**
మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం గురుపూజ దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి కృష్ణ హరి మాట్లాడుతూ గురువులను పూజించడం అంటే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయడమని అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుపూజ దినోత్సవం సందర్భంగా టీచర్లను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సన్మానించడం సంతోషంగా ఉందన్నారు ఎల్లప్పుడూ విద్యార్థుల భవిష్యత్తు కోసం తపనపడే గురువులను ఎన్నిసార్లు పొగిడిన తక్కువేనని అన్నారు ఒక విద్యార్థిని తల్లిదండ్రుల కంటే ఎక్కువగా తీర్చిదిద్ది విద్యాబుద్ధులు నేర్పించడం గొప్ప విషయం అన్నారు ఒక విద్యార్థి గురువు దగ్గర పాఠాలు నేర్చుకున్న తర్వాత తన జీవితకాలం మొత్తం ఆ గురువును ఎన్నడూ మరిచిపోదని అన్నారు విద్యార్థులను గురువులు తమ పిల్లల్లాగా భావించి చదువులు నేర్పించడం జరుగుతుందన్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి విద్యాధికారి తో పాటు ఉపాధ్యాయులను సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ జిల్లా కార్యదర్శి గిరిధర్ రెడ్డి నాయకులు చెన్ని బాబు మండే శ్రీనివాస్ గుర్రం రాములు చెట్టుపల్లి బాలయ్య ఎద్ల రాజ్ కుమార్ బండారి బాల్ రెడ్డి పందిర్ల శ్రీను ఇలియాస్ బిపేట రాజు, చందు నవాబ్ చల్ల పద్మా రెడ్డి కృష్ణారెడ్డి రాజు తదితరు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ నడిపిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**మహాశక్తి ఆలయంలో గణేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి సంజయ్**

**కరీంనగర్ లో ప్రారంభమైన గణేశ్ నిమజ్జనం**

**సాయంత్రం టవర్ సర్కిల్ వద్దకు రానున్న కేంద్ర మంత్రి**

**కరీంనగర్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ట్రాక్టర్ నడిపారు. కరీంనగర్ లో ఈరోజు గణేశ్ నిమజ్జన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో మహాశక్తి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో బండి సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి బండి సంజయ్ స్వయంగా గణేశ్ విగ్రహాన్ని ట్రాక్టర్ లో ప్రతిష్టించారు. ఆ వెంటనే బండి సంజయ్ ట్రాక్టర్ ఎక్కి కొద్ది దూరం డ్రైవింగ్ చేశారు. మరోవైపు కరీంనగర్ లో ఘనంగా గణేశ్ నిమజ్జన కార్యక్రమం ప్రారంభమైంది. అందులో భాగంగా ఈరోజు సాయంత్రం బండి సంజయ్ టవర్ సర్కిల్ వద్దకు రానున్నారు. రాత్రి పొద్దుపోయే వరకు నిమజ్జనోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.



## మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి) :**
ముస్లింల ఆరాధ్య దైవం మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకొని సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు సమీ మాట్లాడుతూ సమస్త మానవాళి శాంతి కోసం మహమ్మద్ ప్రవక్త తన ప్రవచనాలని బోధించాలని అన్నారు. కులమత బేధాలు లేకుండా అందరితో ప్రేమతో ఉండాలని తోచిన సహాయాన్ని తోటి వారికి అందించాలని మహమ్మద్ ప్రవక్త సూచించినట్లు తెలిపారు. అలాగే సిరిసిల్ల పట్టణంలోని ఇస్లాంపూర్ యూత్ ఆధ్వర్యంలో ఖీర్ ఫాతిహా చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ



అధ్యక్షుడు ఎండి సలీం, మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి రఫిక్ , రైస్, మునీర్, ఫయాజ్, అంజాద్, షాదాబ్, చాంద్, పర్వేజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 5( ప్రజా జ్యోతి ):**
ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిరిసిల్ల లో చదివి ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి ప్రస్తుతము ఉద్యోగంలో కొనసాగుతున్న మరియు ఉద్యోగ విరమణ పొందిన 50 మంది ఉపాధ్యాయులను సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి మరియు గ్రంథాలయ చైర్మన్ శ్రీ నాగుల సత్యనారాయణ గౌడ్ పాఠశాల పూర్వ విద్యార్థి ఎన్సిసి కమాండర్ గడ్డం నర్సయ్య రిటైర్డ్ ఎన్సిసి ఆఫీసర్ మేజర్ మేకర్తి నారాయణ మార్గం విశ్వనాథం సభాధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చకినాల శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో చదువుకొని ప్రస్తుతం ఉపాధ్యాయులుగా కొనసాగుతున్న మరియు రిటైర్డ్ అయిన 50 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. అతిథులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గత 80 సంవత్సరాల నుండి ఎంతోమంది విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పించి గొప్ప సేవలు చేయడమైనదని కొనియాడారు ఈ పాఠశాల పట్టణ నడిబొడ్డులో ఉండడం వల్ల అందరికీ అందుబాటులో ఉండి మంచి సౌకర్యాలతో విద్యార్థులు మంచి విద్యను పొందుతున్నారని



కొనియాడారు పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ , డిజిటల్ ప్రొజెక్టర్స్ , లైబ్రరీ సౌకర్యము సైన్స్ ల్యాబ్ వంటి సౌకర్యాలతో విద్యార్థులు చక్కగా విద్యను పొందుతున్నారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చకినాల శ్రీనివాస్ ఉపాధ్యాయులు బైరి రవీందర్ దేవిడ్ సన్ పూర్వ ఉపాధ్యాయులు గుడ్ల రవి వేముల ప్రతాప్ మరిపల్లి శ్రీనివాస్ ఎనగంటి సురేష్ మ్యాన ఆంజనేయులు మోర దామోదర్ బూర రమాదేవి రాజేశం నిరోషా దేవేందర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గల్లి గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజలు

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి ):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో గణేష్ వినాయక ఉత్సవాలు శుక్రవారం ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.
గల్లీ గణేష్ ఆధ్వర్యంలో ఆ గల్లీలోని ఆడపడుచులందరూ కుంకుమ అర్చన చేసి నైవేద్యాలు అందించారు.

